# సహజవనరుల పరిరక్షణ అందరి బాధ్యత కావాలి

## హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్



హైడ్రా పోలీస్ స్టేషన్‌వద్ద జెండా ఆవిష్కరణ చేస్తున్న కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, ఆగస్టు 15,ప్రభాతవార్త:** సహజవనరుల పరిరక్షణ అందరి లక్ష్యం కావాలని అప్పుడే మెరుగైన జీవనాన్ని కొనసాగించగల హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. శుక్రవారం హైడ్రా కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగంలో విధులు స్పష్టంగా పేర్కొనడం జరిగిందని.. తదనుగుణంగానే హైడ్రా పని చేస్తోందని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ(జి)లో సహజవనరుల పరిరక్షణ అంశం ఉందని.. ఆ ప్రకారమే నగరంలో గొలుసుకట్టు చెరువుల పరిరక్షణకోసం హైడ్రా పని చేస్తోందన్నారు. జీవించే హక్కుతో పాటు.. వ్యక్తిగత స్వేచ్ఛను ఆర్టికల్ 21 సూచిస్తోందని.. ఇందుకోసం హైడ్రాలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మనం ఎప్పుడూ పేదలు, బలహీనుల పక్షపాతిగా ఉంటూ... కబ్జాదారులు,



# హైదరాబాద్ వార్త

స్వాతంత్ర్య సంబరం

# త్రివర్ణ శోభితం



గోల్కొండలో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



ఆకట్టుకున్న సాంస్కృతిక వేడుకలు





రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ..

నగరంలో మువ్వన్నెల శోభ ఆవిష్కృతమైంది. జాతీయ జెండా రెపరెపలాడింది. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దిన వేడుకలు వైభవంగా జరిగాయి. గోల్కొండ కోటలో సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాను ప్రతిబింబించే వస్త్రధారణలతో వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. నగర యువత భారీ త్రివర్ణ పతాకాలను చూబూని ద్విచక్ర వాహనాలు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్, హైటెక్‌సిటీ, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో యువకులు దేశభక్తిని చాటారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,ఎక్స్ తదితర యాప్స్ దేశభక్తిని చాటే పోస్టులతో నిండిపోయాయి. పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొని జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాలు, చిత్రపటాల వదనద పలువురు నివాళులర్పించారు.



నగరంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
గోల్కొండకు తరలి వెళ్లిన ఉన్నతస్థాయి యంత్రాంగం
పతాకావిష్కరణల్లో అధికార, అనధికార ప్రముఖులు
ర్యాలీలు, ప్రదర్శనలతో దేశ భక్తి చాటిన యువత

## జిల్లా సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యం

### కలెక్టర్ హరిచందన దాసరి



కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేదులలు పురస్కరించుకొని ఆమె పాల్గొని ముందుగా పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి తదుపరి అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని, జి ముకుంద రెడ్డి, డిఆర్ఓ వెంకటాచారి లతో కలసి జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అభివృద్దే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని అన్నారు.హైదరాబాద్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం, సంక్షేమ అధికారులు ఆశన్న, ప్రవీణ్ కుమార్, కోటాజీ, ఇలియాస్ అహ్మద్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది

నప్రంపంచలోనే అత్యున్నత నగరంగా

## హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

### మేయర్ విజయలక్ష్మి



చెక్కును అందజేస్తున్న మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ కర్ణన్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** సీఎం రేవంత్ రెడ్డి గారి మార్గదర్శనంలో గ్రేటర్ హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యున్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దుతున్నామని నగర మేయర్

మిగతా 3లో



# అద్దె గర్భానికి రూ. 20 లక్షలు

పిల్లలు లేని దంపతులకు సరోగసి పేరుతో ఆశల వల

పేద మహిళలను టార్గెట్ చేసుకుని వ్యాపారం

కొన్ని హాస్పిటల్స్‌కు ఏజెంట్లుగా ఉండి సంపాదన

పోలీసుల మెరుపుదాడి.. నిందితుల అరెస్ట్

### 6.47 లక్షల నగదు, ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు స్వాధీనం

**పేట్ బషీరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** సరోగసీ పేరుతో సృష్టి ఫెర్టిలిటీ కేంద్రం డాక్టర్ నమ్రత అక్రమ మానవ రవాణాకు పాల్పడిన ఘటన రెండు తెలుగు రాష్ట్రా సంచలనం సృష్టించిన నేపథ్యంలో దీన్ని సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఫర్టిలిటీ సెంటర్లపై విస్తృత తనిఖీలు చేపడుతోంది. ఇందులో భాగంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పద్మానగర్ ఫేస్2లో ఎన్.లక్ష్మిరెడ్డి నవివాసంపై వైద్య, ఆరోగ్య శాఖ, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలోనే అక్రమ సరోగసీ, ఎగ్ డొనేట్ చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన నర్రెద్దుల లక్ష్మి మ్మ, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. లక్ష్మి మ్మ గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు తెలుస్తోంది. దీంతో డబ్బు అవసరం ఉన్న పేద, మధ్యతరగతి మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో నిర్ధరించారు. లక్ష్మి మ్మ రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నట్లు తేలింది. వీరు సులభంగా డబ్బులు సంపాదించాలని అక్రమ సరోగసి విధానానికి తెరలేపి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని డీసీపీ తెలిపారు. పిల్లలు లేని దంపతులను టార్గెట్ చేసుకుని వారికి సరోగసి పేరుతో మాయమాటలు చెప్పి వారినుంచి 15 నుంచి 20 లక్షలు డబ్బులు వసూలు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. కాగా పట్టుబడ్డ లక్ష్మీ మ్మ రెడ్డి కుమారుడు నరేందర్ రెడ్డి రివిగిగే లో కెమికల్ ఇంజనీరింగ్ చదివాడని, అయితే అక్రమ సంపాదనకు అలవాటు పడి అమ్మకి తోడుగా ఈ వ్యాపారంలోకి దిగాడని డీసీపీ తెలిపారు. వీరు డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను టార్గెట్‌గా చేసుకుని వారికి నగదు చెల్లించి ఎగ్ డొనేట్ చేయించడంతోపాటు, సరోగసికి ఒప్పిస్తున్నారని తేలింది. అరెస్ట్ చేసిన నిందితుల దగ్గర 6.47 లక్షల నగదు, లెనోవో ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. అలాగే సిరంజీలు, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజెక్షన్లు, హెగ్డే హాస్పిటల్ కేస్ షీట్లు స్వాధీనం చేసుకున్నామని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. వీరిద్దరూ కొన్ని హాస్పిటల్స్ కు ఏజెంట్లుగా కూడా పనిచేస్తున్నారని డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. కాగా వీరిపై సరోగసీ రెగ్యులేషన్ యాక్ట్, అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ యాక్ట్, తీవిళీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి నిందితుల్ని అరెస్ట్ చేశామని

# పాతభవనాలపై బల్దియా ఫోకస్

- టౌన్‌ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో సర్వే
-శిథిలావస్థలో ఉన్న భవనాలు గుర్తించి నోటీసుల జారీ
-యజమానులకు కౌన్సిలింగ్..
భవనం ఖాళీ చేసేలా చర్యలు
-పాతభవనాలపై నిర్మాణం చేపడితే
-కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు



**హైదరాబాద్,ఆగస్టు 15, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో చారిత్రక కట్టడాలు ఎన్ని ఉన్నాయో ...శిథిలావస్థలో చేరిన భవనాలు కూడా అన్నే ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఏదోఒక చోట శిథిలా భవనాలు కూలిపోవడం ..ప్రాణనష్టం జరగడం సంభవిస్తుంది. భారీ వర్షాల కారణంగా మూడు రోజుల క్రితం పాతబస్తీలో 114 సంవత్సరాల నాటి పురాతన భవనం కూలిపోయింది. తాజాగా గురువారం జీహెచ్ఎంసీ సర్కి ల్ 14 పరిధిలోని బేగంబజార్ లో ఓ పు రాతన భవనం కుప్పకూలింది. ఇందులో ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇదే కాకుండా గత వారం రోజులుగా ఇదే సర్కిల్ లోపలు భవనాలు, ప్రహారీలు నేలకూలాయి. గత నెలలో పాతబస్తీ చాంద్ర యణ గుట్ట ప్రాంతంలో సీఆర్పీఎఫ్ సెంటర్ సరిహద్దు గోడ కూలింది.ఈ నెల 11వ తేదీన మరో సంఘటన చోటుచేసుకుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టి కారణంగా పాతబస్తీ హుసేనీ అలంలో ఓ వందేళ్ల పై బడిన పురాతన ఇల్లు కూలిపోయింది. అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రేటర్ హైదరాబాద్ లో సుమారు 500 వరకు శిథిల భ వనాలను గుర్తించగా వీటిల్లో అధిక శాతం సికింద్రాబాద్, గోషామహల్, పాతబస్తీలో ఉన్నాయి. ఇలాంటి వాటిని వెంటనే కూల్చివేయాలని స్థానికులు జీ హెచ్ఎంసీ అధికారులను కోరుతున్నారు. అలాగే వర్షాకాలంలో శిథిలావస్థలో ఉన్న భవనాలు కూలిపోయే ప్రమాదం ఉంది. ఈక్రమంలో శిథిలావస్థలో చేరి బిల్డింగుల విషయంలో కఠినంగా వ్యహరించాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. నగరంలో ఇలాంటి భవనాలు ఎన్ని ఉన్నాయో సర్వే చేపట్టాలని కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించగా.. డిప్యూటీ సిటీప్లానర్లు, అసిస్టెంట్ సిటీప్లానర్లు కార్యాచరణ రూపొందించి కమిషనర్‌కు అందజేశారు. దీంతో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలు, నిబంధనలకు విరుద్దంగా ఉన్న సెల్లార్లను , పాతబవనాలపై కొత్తనిర్మాణాలు చేపట్టే వారిని సర్కిళ్ల వారీగా నోటీసులు ఇస్తున్నారు. వాస్తవానికి వర్షాకాలం విపత్తు నివారణలో భాగంగా టౌన్‌ప్లానింగ్ శిథిల భవనాలను గుర్తించడం, పాతభవనాలు పటిష్టత ,భద్రతపై ఇంజనీరింగ్ విభాగాల అభి ప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం, అత్యంత ప్రమాదకర కట్టడాలను కూల్చివేసేందుకు టౌన్‌ప్లానింగ్ విభాగం సర్వే చేయాలి. ఈడ్రైవ్‌లో భాగంగా పురాతన భవనాలపై జోన్లవారీగా సర్వేచేసి సంబంధిత భవన నాణ్యతపై పరిశీలించి వారికి నోటీసులు ఇవ్వడమే కాకుండా వాటిని కూల్చివేడయం వంటివి చేయాలి. కానీ పలుజోన్లలో ఇలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**685భవనాలు..**

నగరంలో 685 శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించామని, వీటిలో 327 భవనాలకు మరమ్మతులు పూర్తిచేయడం, ఖాళీ చేయించడం చేశామన్నారు. మిగతా 358 భవనాలకు సంబంధించి యజమానులకు నోటీసులు జారీ చేశామని నిర్మాణాల పటిష్టత పై నివేదికలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. శిథిలావస్థకు చేరిన భవనాలను ఖాళీ చేసేలా కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్తున్నామని 154 సెల్లార్ తవ్వకాలలో 61 చోట్ల రిటైనింగ్ వాల్ పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 93 చోట్ల పనులు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. ఇక్కడ ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా



# లంగర్ హౌస్‌లో లవ్ జిహాద్

-సాఫ్ట్‌వేర్ వివాహితకు ప్రేమ వల
-భర్తతో దూరంగా ఉంటుండంతో
-మాయమాటలతో మూడుముళ్లు
-పేరు మార్చి మత మార్పిడి
-మరికొంతమంది యువతులకూ గాలం
-పసిగట్టి పోలీసులకు పట్టించిన బాధితురాలు

**మెహిదీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త :** లవ్ జిహాద్ మాదిరిగా మతమార్పిడికి పాల్పడి పెండ్లి చేసుకుని, కొంతకాలానికి యువతులతో రాసలీలలు చేస్తూ భార్య ఫిర్యాదు మేరకు పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కేసు నమోదు అయిన సంఘటన లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్ స్పెక్టర్ వెంకట రాములు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... లంగర్ హౌస్ ప్రాంతానికి చెందిన ఓ యువతి (39) హైటెక్ సిటీలో సాఫ్ట్వేర్ కంపెనీలో పని చేస్తుంది. అయితే ఈ క్రమంలో 2011లో పాకిస్తాన్ ప్రాంతానికి చెందిన సయ్యద్ ఫహద్ అలీ (34) అదే కంపెనీలో పనిచేయడంతో పరిచయం అయ్యాడు. ఆమె భర్తతో విడాకుల విషయాన్ని అలీ వసిగట్టి పరిచయం చేసుకున్నాడు. అంతేకాకుండా వారిద్దరు ఒకటయ్యారు. అప్పటికి ఆమెకు

## అకస్మాత్తుగా ఉరుములు..మెరుపులు

### పగలంతా ఎండ
### రాత్రికి భారీ వర్షం
### నిమిషాల్లోనే రోడ్లన్నీ జలమయం



**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** నగరంలో వర్షం దంచికొట్టింది. శుక్రవారం రాత్రి సమయంలో మొదలైన వాన ఎడతెరిపి లేకుండా కురిసింది. దీనికి తోడు ఉరుములు, మెరుపుల ధ్వనులతో వరుణుడు విరుచుకుపడ్డాడు. గురువారం రాత్రి సమయంలో తేలికపాటి వర్షం కురిసిన.. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పొడి వాతావరణం ఏర్పడింది. కానీ, రాత్రి 9 గంటల సమయంలో చిరుజల్లులతో మొదలైన వాన భీకర శబ్దాలతో విరుచుకుపడింది. దీంతో నిమిషాల్లోనే రోడ్లన్ని జలమయమయ్యాయి. సెలవు దినం కావడంతో కొన్ని ప్రాంతాల్లో మినహా నగరమంతా వాహనాల రాకపోకలు సాఫీగా సాగాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మూసీ ఉప్పొంగడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కుత్బుల్లాపూర్, అల్వాల్, కూకట్‌పల్లి, గాజులరామారం, నేరేడ్‌మెట్, దమ్మాయిగూడ, జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, హిమాయత్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకపూల్, అసెంబ్లీ, ఉప్పల్, నాగోల్, బొడుప్పల్, శ్రీనగర్‌కాలనీ, మియాపూర్, కొండాపూర్, పంజాగుట్ట ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో జీహెచ్ఎంసీ, హైడ్రా సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# అంబరాన్నంటిన ముప్వన్నెల సంబరం

హైదరాబాద్ సిటీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వారం రోజులుగా ఆకస్మిక భారీ వర్షాలతో జనజీవనాన్ని అతలాకుతలం చేసిన వాతావరణం శుక్రవారం తెరపిచ్చింది. దీంతో అధికార, అనధికార కార్యాలయాల్లో మువన్నెల సంబరాన్ని చేసుకున్నారు.


అల్వాల్‌లో ఎమ్మెల్యే మర్రి


తెలంగాణ భజరంగ్ సేన తిరంగా ర్యాలీ


వెంగళరావునగర్‌లో ఎసిపి రాఘవేందర్‌రావు


మైలార్‌దేవ్‌పల్లిలో ఎంపి కొండా విశ్వేశ్వర్


వేప మండలతో నృత్యం చేస్తున్న లాలాపేట్ శ్రీదుర్గా స్కూలు విద్యార్థులు

## బాలానగర్ ఎసిపి నరేశ్‌రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 ప్రభాతవార్త :** బాలానగర్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ పి.నరేశ్‌రెడ్డి అత్యుతమ పోలీసు మెడల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఈ ఇండియన్ పోలీసు మెడల్‌ను ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రభుత్వగౌరవ వందనంమధ్య స్వీకరించారు. పోలీసు విభాగంలో వివిధ ఉత్తమ సేవలను అందించినందుకు గాను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి అందజేసే ఇండియన్ పోలీసుమెడల్ బాలానగర్ ఎసిపి నరేశ్‌రెడ్డికి దక్కడం గర్వకారణంగావుందని జీడిమెట్ల, బాలానగర్, సనత్‌నగర్, జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లతోపాటు పోలీసు విభాగం అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.


పతాకావిష్కరణలో పాల్గొన్న పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.హెచ్.ఎస్.జగదాంబ తదితరులు

## తెలుగు జాతి హృదయాల్లో పింగళి పేరు సుస్థిరం

**చిక్కడపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్, స్మారక సంస్థ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.హెచ్.ఎస్.జగదాంబ, స్మారక సంస్థ ఛైర్పర్సన్ కోడూరు శ్యామల రావు ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యానగర్ లోని సంస్థ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రొయ్యూరు శేషసాయి హాజరై జాతీయ పథకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. జాతీయ పథకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య పేరు తెలుగుజాతి ఉన్నంత వరకు చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీయే సీనియర్ నేత జి.ఎన్.కేశవ్, బిఆర్ఎస్ నేత మేడి సత్యనారాయణ, పాశం సాయికృష్ణయాదవ్, కర్ర వెంకటేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విద్యాసంస్థలో ఎన్‌సిసి పరేడ్ నిర్వహించిన దృశ్యం

## ఆకట్టుకున్న ఎన్‌సిసి పరేడ్

**చిక్కడపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి డా బి ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల ఆవరణలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల డైరెక్టర్ ప్రో.వై విష్ణు ప్రియా జెండాను ఎగురవేశారు. కళాశాల డైరెక్టర్ యాదగిరి, విద్య సంస్థల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. ఎన్‌సిసి విద్యార్థుల విన్యాసాలు ఆకర్శించాయి, విద్యార్థుల ఆటపాటలతో స్వతంత్ర వేడుకలు అబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమం లో కళాశాలలా డైరెక్టర్స్, ప్రిన్సిపాల్స్, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ విద్యార్థులు పాల్గొని దిగ్విజ్యగా ముగించారు.



తెలుగు విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఉపాధ్యక్షులు ఆచార్య నిత్యానందరావు, ప్రగతి నగర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద వివిధ పార్టీల నాయకులు, నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ హేమలత, కొంపల్లి కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి చంద్రమోహన్, కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి, స్థానిక కాలనీలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.


పాతబస్తీలో ఎంపి అసదుద్దీన్ ఒవైసీ


కంటోన్మెంట్ పరిధిలో ఎమ్మెల్యే శ్రీగణేష్



అంబర్‌పేటలో మాజీ ఎంపి విహెచ్


బర్కత్‌పురలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య


అశోక్‌నగర్ నగర గ్రంథాలయ సంస్థలో పాల్గొన్న చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి


మచ్చబొల్లారంలో ఎంపి ఈటెల


శ్రీనివాస్‌నగర్‌లో బిజెపి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్,



ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు,


మోండా డివిజన్‌లోని అంబేద్కర్ నగర్‌లో బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్


5వ వార్డులో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జన్యావుల రామకృష్ణ


రాంగోపాల్‌పేటలో డివిజన్ కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్


స్వామి రామానందతీర్థలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి


మెహిదీపట్నంలో బిజెవైఎం నేత యోగ్‌రాజ్ సింగ్


ప్రకాశంనగర్‌లో కాంగ్రెస్ నేత షేక్ గౌస్


కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నేత కొలను హనుమంత్ రెడ్డి,



కిషన్‌బాగ్ డివిజన్‌లో కాంగ్రెస్ ఇంఛార్జి రాజేష్ కుమార్


గండిమైసమ్మలో బిఆర్ఎస్ సెక్రటరీ జహంగీర్


బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్


నోట్ బుక్‌లను అందచేస్తున్న నాగేష్,


వారాసిగూడలో మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్


తార్నాకలో వంజరి సంఘం నేత కందారి


రాంబాగ్‌లో తిరంగా ర్యాలీలో చిన్నారులు


విద్యార్థులకు స్వీట్లు పంచుతున్న సైదరాబాద్ సిపి అవినాష్ మహంతి



గాంధీనగర్ డివిజన్లో ఎమ్మెల్యే ముఠాగోపాల్


పటాన్‌చెరువు గురుకుల పాఠశాలలో భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు


చీరలు పంపిణీ చేస్తున్న మాజీ విపి జంపన ప్రతాప్

## పారిశుద్ధ్య సిబ్బందికి చీరల పంపిణీ

**కంటోన్మెంట్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ సేవలు అమోఘమని ఎమ్మెల్యే ఎన్ గణేష్ అభినందించారు. జంపన ప్రతాప్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం బోయిన్ పల్లిలో ఏర్పాటుచేసిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పారిశుద్ధ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్ పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**అత్తాపూర్ ఆగస్టు 15, ప్రభాతవార్త :** పేదలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించు కున్నారు. మార్క్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత లివర్ హెల్త్ క్యాంపులో కాలేయ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ హాస్పిటల్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### 5,252 అవతార దినోత్సవం..5252 నైవేద్యాలు

**హైదరాబాద్, ఆగస్టు 15 ప్రభాతవార్త :** శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు తెల్లాపూర్‌లోని ఇస్కాన్ టెంపుల్‌లో శనివారం జరగనున్నాయి. ఈ వేడుకల కోసం బృందావనాన్ని తలపించేలా ఆలయాన్ని ఆలంకరణ చేశారు. శ్రీకృష్ణుడు 5252వ అవతార దినోత్సవం సందర్భంగా 5252 నైవేద్యాలు సమర్పించనున్నారు. అలాగే భక్తులు సైతం సాత్విక నైవేద్యాలు తయారు చేసి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించవచ్చు. ప్రతిగా మహాప్రసాదం అందజేయనున్నారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు పిల్లలకు శ్రీకృష్ణ వేశాధారణ పోటీలు, పాట, నృత్యం, కలరింగ్, ఫ్యాన్సీడ్రెస్, శ్లోక పఠనంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 5.30కు సాంస్కృతిక ప్రదర్శనలు, రాత్రి 8 గంటలకు కథా-కీర్తనలు, రాత్రి 9 గంటలకు మహాభిషేకం,రాత్రి 10 గంటలకు ప్రత్యేక దర్శనం, రాత్రి 12 గంటలకు భక్తులందరికీ మహాప్రసాదం అందజేస్తారు.ఈ వేడుకలకు ఉచిత ప్రవేశం కల్పించారు. వర్షం వల్ల అంతరాయం లేకుండా వాలెట్ పార్కింగ్, పలు టెంట్లు ఏర్పాటు చేశారు. నమోదు వివరాల కోసం 7093116108 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.

**అబిడ్స్ ఇస్కాన్‌లో**

**గన్‌ఫౌండ్రి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** శ్రీకృష్ణాజన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని శనివారం అబిడ్స్ ఇస్కాన్ మందిరంలో కృష్ణామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు అబిడ్స్ ఇస్కాన్ ఆలయం అధ్యక్షులు వరద కృష్ణదాస్, కార్యదర్శి శంబుదాస్‌లు తెలిపారు. ఈమేరకు శుక్రవారం అబిడ్స్‌లోని ఇస్కాన్ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1976 సంవత్సరంలో అబిడ్స్‌లో ప్రారంభించిన మొట్టమొదటి ప్రాచీన రాధాకృష్ణ ఆలయమన్నారు. గత సంవత్సరం లక్ష 20వేల మంది భక్తులు దర్శించుకుంటే ఈసారి భక్తుల సౌకర్యార్థం, భక్తులు లక్ష50వేల మంది వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. జంట నగరాల నుంచే వచ్చే భక్తులకు అందరికి ప్రసాదాలను అందచేయడం జరుగుతుందన్నారు. శనివారం రోజంతా ఆలయం తెరిచి ఉంటుందన్నారు. రాత్రి 11గంటల నుంచి30 నిమిషాలకు దేవతలకు ప్రత్యేక అభిషేకం ఉంటుందన్నారు. అభిషేక వేడుకల్లో పాల్గొనే భక్తులకు ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## డిసిపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ (డిసిపి) కార్యాలయంలో డిసిపి సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, డిటెక్ట్యూ ఇన్‌స్పెక్టర్ ఎస్.కనకయ్యలతోపాటు వివిధ పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా 35ఏళ్ల విధినిర్వాహణ గురించి అధికారులు డిసిపి సురేశ్‌కుమార్‌ను కొనియాడారు. మూడున్నర దశాబ్దాలకాలం పోలీసు విభాగంలో సేవలు అందించిన సురేశ్‌కుమార్‌కు పదవీవిరమణకు ముందు ఓ మధుర జ్ఞాపకంగా మిగులుతుందని అధికారులు, సిబ్బంది కొనియాడారు.


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అదనపు కమిషనర్

## కార్మికులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

### అదనపు కమిషనర్ డాక్టర్ గంగాధర్

**చిక్కడపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** కార్మికులకు సంక్షేమ పథకాలు అందేలా తమ శాఖ పనిచేస్తుందని ఆ శాఖ అదన కమిషనర్ డాక్టర్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆర్టీసీ క్రాస్ రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించే విధంగా కృషి చేస్తున్నామని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ రాష్ట్ర జాయింట్ కమిషనర్ చంద్రశేఖరం, జంట నగరాల జాయింట్ కమిషనర్లు సునీత, శ్యామ్ సుందర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాస్ గౌడ్, జాసన్, శ్యామ్ సుందర్ జాజు తదితరులు పాల్గొన్నారు

# అమర వీరుల త్యాగాలు సజీవం

**నాచారం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** 1999 కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన కార్గిల్ సైనికులకు మేమున్నామంటూ ఉత్తర్ ప్రదేశ్‌లోని 8 మౌంటెన్ హెడ్‌క్వార్టర్స్‌కి చెందిన వాయుసేన అధికారులు మల్లాపూర్‌లో ఉండే పి.వి. ఎన్.రవి ప్రసాద్ సతీమణి అనురాధకు ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వాయుసేన సర్జంట్ దివంగత పి.వి. ఎన్.రవి ప్రసాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశంకోసం వీరమరణం పొందిన జ్ఞాపకాలను, ధైర్యాన్ని, స్మరించుకున్నారు. అనంతరం మెడల్స్, జ్ఞాపికనుఅమరుడైన వీరమరణం పొందిన సర్జంట్ పీవీఎన్ రవిప్రసాద్ సతీమణి అనురాధకు అందజేశారు. ఈ సందర్భంగా సుబేదార్ మారుతి, హావల్దార్ రమేష్ రెడ్డి, జి.మారుతి మాట్లాడుతూ యుద్ధంలో అమరవీరులైన అధికారులు, సర్దార్ సాహిబన్ 8 మౌంటైన్ డివిజన్ గౌరవిస్తోందన్నారు. అమరులైన వారి ధైర్యం, త్యాగానికి చిహ్నం. అలాగే జ్ఞాపకాలను మీతో సజీవంగా ఉంచేందుకు వారి కుంటుబాన్ని గౌరవిస్తామన్నారు.దేశం కోసం త్యాగం చేసిన మీకు, మీ కుటుంబానికి మేము అండగా ఉంటామని ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


వీర జవాను రవి ప్రసాద్ సతీమణి అనురాధకు మెడల్స్, జ్ఞాపికను అందజేస్తున్న వాయుసేన అధికారులు

## ప్రపంచంలోనే అత్యున్నత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కన్నుల పండువగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తో కలిసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్‌మాట్లాడుతూ తన స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో నగరాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు, జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న పథకాలను భవిష్యత్ ప్రణాళికలను మేయర్ వివరించారు. ప్రసంగం అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు, ట్రాన్స్ జెండర్ లకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి 290 కోట్ల రూపాయల రుణాలను పంపిణీ చేశారు. వీటిలో 2,597 స్వయం సహాయక సంఘాలకు 288 కోట్ల 85 లక్షలరూపాయలు, స్వయం ఉపాధి కింద 155 మంది ట్రాన్స్ జెండర్ లకు 55 లక్షల రూపాయలు పంపిణీ చేశారు. అలాగే జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో గ్రాఫిక్ డిజైన్ కోర్సులో శిక్షణ పూర్తి చేసుకున్న 4 గురు ట్రాన్స్ జెండర్‌లు మధురాజ్, ఇమ్రాన్ ఖాన్, నవీనా, వరుణ్ తేజ్ లకు రెడ్ టివి జాబ్ ఆఫర్ పత్రాలను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అందించి అభినందించారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలోనీ డ్రైవింగ్ లో శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 5 మంది మహిళలకు లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ లను అందజేశారు. ఈవేడుకల్లో అడిషనల్ కమిషనర్ లు రఘుప్రసాద్, వేణుగోపాల్, సుభద్రదేవి, పంకజ, సిసిపి శ్రీనివాస్, ఏ.ఎస్.పి విజిలెన్స్ సుదర్శన్, ఏ.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, అడిషనల్ సిసిపి వెంకన్న, ప్రదీప్, సి.ఇ రత్నాకర్, డిప్యూటీ సి.ఇ పనస, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, యుబిడి డైరెక్టర్ వెంకటేశ్వర రావు, ఓ.ఎస్.డి అనురాధ, వివిధ విభాగాల ఉన్నతాదికారులు తదితరులు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్‌లో లవ్ జీహాద్

(మొదటి పేజీ తరువాయి)

ఓ కుమార్తె ఉంది. అలీతో పెళ్లి రాజీ కుదరడంతో కీర్తి జగదీష్‌ను జోఫా ఫాతిమా నామకరణం చేసి ముస్లిం మతంలోకి కన్వర్ట్ చేశాడు. ఈ క్రమంలో ఫాతిమా అలీ మధ్యలో ఓ కుమారుడు కూడా జన్మించాడు. గత రెండు సంవత్సరాలుగా ఫాతిమాను, అలి పట్టించుకోకపోవడంతో పాటు మరికొందరు యువతులతో తిరుగుతున్నట్లు అనుమానం వచ్చింది. పక్కా సమాచారంతో అలీ రాసలీలలు రోజురోజుకు ఎక్కువయ్యాయని బంజారాహిల్స్ పి ఎస్ లో ఫాతిమా ఫిర్యాదు మేరకు పోలీసుల సహాయంతో బంజారాహిల్స్ లోని మౌంట్ బంజారా అపార్ట్మెంట్లో గురువారం రాత్రి అలీతో పాటు ఓ యువతిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారిని అదుపులోకి తీసుకొని బంజారాహిల్స్ పోలీసులు లంగర్ హౌస్ పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో లంగర్ హౌస్ పోలీసులు విచారించి అలీ పై కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించారు. అలీ పాకిస్తాన్‌కు చెందిన యువకుడుగా ఆధారాలు ఉండడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అయితే పాకిస్తాన్‌కి చెందిన అలీ తండ్రి 1990లో సౌదీకి వెళ్ళాడు. ఇదే సమయంలో ఇండియా తమిళనాడు రాష్ట్రానికి చెందిన కీర్తి జగదీష్ తల్లి తో వివాహం జరిగినట్లు తెలిపారు. కాగా 98లో అలీ తండ్రి మృతి చెందాడని, వారికి నలుగురు పిల్లలు కాగా, అలీ మూడవ వ్యక్తి. అలీ తల్లి కి పాకిస్తాన్ సిటిజన్ షిప్ కూడా లభించినట్లు సిఐ పేర్కొన్నారు. అలీ పెద్ద చీటర్ అని భార్య ఫాతిమా తెలిపినట్లు సిఐ తెలిపారు. పాకిస్తాన్ కు చెందిన అలీ ఇక్కడ ఎలా ఉద్యోగం చేస్తున్నాడని, అంతేకాకుండా లవ్ జిహాద్ కు పాల్పడ్డాడని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కఠినంగా వ్యవహరించాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## పాత భవనాలపై బల్దియా ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటూ కొనసాగుతున్నాయన్నారు. 52 అనుమతి లేని సెల్లార్‌లను సీ డీ వ్యర్థాలతో మూసివేస్తున్నట్లు చీఫ్ సిటీ ప్లానర్ కమిషనర్‌కు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా అన్ని ప్రదేశాలను మళ్లీ పరిశీలించాలని, అవసరమైనచోట తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్, సికింద్రాబాద్, చార్మినార్ జోన్లలో పెండింగ్ పనులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన ప్రమాదకర భవనాలు, వాటిలో నివసిస్తున్నవారిని ఖాళీ చేయించడం, సెల్లార్‌లలో భద్రతా చర్యలను టౌన్ ప్లానింగ్ అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల ముప్పు పూర్తిగా తగ్గేవరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఎవరూ సెలవులు తీసుకోరాదని కమిషనర్ ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇంకా ఎక్కడైనా శిథిల భవనాల్లో ప్రజలు ఉంటే గుర్తించి ఖాళీ చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు గ్రేటర్ హైదరాబాద్ వాసులు కూడా యంత్రాగంకు సహకరించాలని కమిషనర్ కోరారు.

## సహజవనరుల పరిరక్షణ అందరి బాధ్యత కావాలి

(మొదటి పేజీ తరువాయి)

బలవంతుల నుంచి వారిని కాపాడాలన్నారు. చట్టాలను ఎప్పుడూ అక్షరాలుగా చూడొద్దని.. అందులో స్ఫూర్తిని గ్రహించి హైడ్రా సిబ్బంది పని చేయాలని సూచించారు. హైడ్రా ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్నాం. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూనే.. ప్రజలకు మరింత చేరువవ్వాలన్నారు. హైడ్రాను ప్రజలంతా ఓన్ చేసుకునే విధంగా మన పనితీరుండాలని రంగనాథ్ ఆకాంక్షించారు.

# మహనీయులను స్మరించుకోవడం మన విధి

**వివేకానంద నగర్ కాలనీ, ఆగస్టు 14, ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ప్రజహిత బ్రహ్మకుమారిస్ ప్రాంగణం, సప్తగిరి కాలనీ, వడ్డేపల్లి ఎనక్లేవ్, కమల ప్రసన్న నగర్ కాలనీలలో స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావుతో కలిసి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగ గాంధీ మాట్లాడుతూ ఎందరో మహనుభావుల త్యాగఫలం స్వతంత్ర భారతం అని, మహనియులను స్మరించుకోవడం మన విధి అని, సంక్షేమం, అభివృద్ధి దిశగా మన భారత దేశం అడుగులు వెయ్యటంలో ప్రతి భారతీయుని పాత్ర ఉండాలని అన్నారు.

ఏ దేశమేగిన, ఎందు కాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని అనే విషయాన్నీ ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని భారతదేశ ఖ్యాతిని పెంచాలని కోరారు. సర్వమత సమ్మేళనంగా ముందుకు భారతీయులు కదిలి, దేశ అభివృద్ధికి తోడ్పాడాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి

**నార్సింగి, ఆగస్టు 15 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందింది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...మహబూబాబాద్ జిల్లా కన్నాయిగూడెం గ్రామానికి చెందిన టి.మంజుల(44) బతుకుదెరువు కోసం గండిపేట మండలం నార్సింగికి వలస వచ్చింది. నార్సింగిలోని బృందావన్ కాలనీలో ఇంటి పని చేసి రోడ్డు దాటుతుండగా (ఎపి26సిబి2626) నెంబర్ ఉన్న ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆమె తల, నడుం కింది భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

## విఎస్‌టి కార్మికుల ఆదాయం మెరుగుకు చర్యలు

### ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

**చిక్కడపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** విఎస్‌టి కార్మికులకు ఆదాయాన్ని మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటానని విఎస్‌టి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. బాగ్‌లింగంపల్లి విఎస్టీ యూనియన్ కార్యాలయం ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను సంజీవరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ సలహాదారులు ఆర్‌డి.చంద్రశేఖర్, కె.రాజు, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్‌డి.పాల్, చీఫ్ వైస్‌ప్రెసిడెంట్ నాగేశ్, ఉపకార్యదర్శి ఏఆర్.శ్రీనివాస్, కోశాధికారి కృష్ణారెడినడ, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభాకర్, వెంకటరెడ్డి, రణధీర్‌రెడ్డి, రామ్మోహన్, నవీన్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిక్కడపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం లేబర్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రఘురామ్‌రెడ్డి, ఎం.మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా కోర్టు పారిశ్రామిక ట్రిబ్యునల్ చైర్మన్ కోకా రాధాదేవి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోర్టు ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎస్.పద్మావతి, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డి.విలాస్, వి.తిరుపతిరెడ్డి, ఎం.కిరణ్‌కుమార్‌యాదవ్, సిహెచ్.ప్రతాప్, లింగంగౌడ్ డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**జవహర్‌నగర్‌లో**

గాంధీనగర్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు లక్ష్మీగణపతి దేవాలయం చైర్మన్ మారిశెట్టి నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు శీలం సత్యనారాయణ, గుండు జగదీశ్, అభిషేక్ కెన్నడీ, నరేందర్‌యాదవ్, బాబ్జీ, సలీమ్, శ్రీను, సాయిరామ్, సల్మాన్, సన్నిబ్రూస్, బ్రహ్మం, హఫీజ్, సల్మాన్, బండారి నవీన్, చందర్, బాబురావు, మోహన్‌రెడ్డి, అప్పు విడి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


టిజిఎస్‌పిడిసిఎల్‌లో జెండావిష్కరణ చేస్తున్న సిఎండీ ముషారఫ్ ఫరూఖీ

## దేశాభివృద్ధిలో విద్యుత్ శాఖ కీలకం - సిఎండి ముషారఫ్ ఫరూఖీ

**హైదరాబాద్, ఆగస్టు 15,ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈసందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, దేశాభివృద్ధికి విద్యుత్ శాఖ కీలక భూమిక పోషిస్తున్నదని విద్యుత్ ఉద్యోగులు కొంతమంది విధి నిర్వహణలో చూపుతున్న నిబద్ధత పట్టుదల పలు వర్గాల నుండి ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా చివ్వెంల సెక్షన్ లో వర్షం కారణంగా బ్రేక్ డౌన్ అయిన ఫీడర్ పునరుద్ధరణ కోసం అసిస్టెంట్ లైన్‌మెన్ మధుసూదన్ చెరువులో దిగి మరమ్మత్తు పనులు నిర్వహించడం జరిగింది. విధుల నిర్వహణ పట్ల మధుసూదన్ చూపిన శ్రద్ధ నిబద్ధతకు గుర్తింపుగా సిఎండి అతనిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో, సంస్థ డైరెక్టర్‌లు శివాజీ, డా. నర్సింహులు, చక్రపాణి, కృష్ణారెడ్డి, నారాయణ, చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# వివాహానికి వెళ్లి వచ్చేసరికి ఇంటికి కన్నం

### తాళాలు పగులగొట్టి దోచుకెళ్లిన దొంగలు

**బేగంపేట ఆగస్టు 15, ప్రభాతవార్త :** తమ బంధువుల ఇంట్లో జరిగిన వివాహానికి వెళ్లి వచ్చే సరికి ఇంటి తాళాలు పగుల గొట్టి ఇంట్లోని బీరువాలో ఉన్న రూ 2లక్షల రూపాయలను దోచుకెళ్లిన సంఘటన బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట పైగా కాలనీలో నివాసం ఉండే సలీక్‌ఖాన్ (60) కుటుంబంతో కల్సి ఈ నెల 13వ తేదీ రాత్రి గం 8లకు ఇంటికి తాళం వేసి బంధువుల ఇంట్లో జరిగే వివాహానికి వెళ్లారు.అదే రోజు తిరిగి రాత్రి గం 11లకు ఇంటికి చేరుకున్నారు.ఈ సమయంలో ఇంటికి వేసి ఉన్న తాళాలు పగులగొట్టి ఉండటంతో వారు ఖంగుతిన్నారు.అలాగే ఇంట్లోకి వెళ్లి చూస్తే ఇనుప బీరువాను బలవంతంగా తెరచినట్లుగా ఉంది.దీంతో బీరువాలో ఉన్న వస్తువులను పరిశీలిస్తే రూ 2లక్షల రూపాయల నగదు కనిపించలేదు.దీంతో బాధితుడు సలీక్‌ఖాన్ బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసాడు.బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అయితే గతంలో ఇదే ఇంట్లో పనిచేసి పలు దొంగతనాలకు పాల్పడిన రమేష్ అనే వ్యక్తే మరోసారి ఈ దొంగ తనానికి పాల్పడి ఉండవచ్చని బాధితుడు అనుమానం వ్యక్తం చేసాడు.

# చిక్కడపల్లిలో 36తులాల బంగారం చోరీ

**చిక్కడపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో శుక్రవారం తెల్లవారుజాముున భారీ దొంగతనం జరిగింది. దీంతో ఒకసారిగా ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం చెలరేగింది. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. . వివేక్ నగర్ లోని దిట్టకవి ఎన్క్లేవ్ రెండవ అంతస్తులో మీదానిలో పనిచేసే రిటైర్ అయిన లక్ష్మీనారాయణ తన భార్యతో కలిసి నివాస ముంటున్నాడు. కాగా తన ఇంట్లో తలుపులకు చెదలు రావడంతో పాత డోర్లను తీసివేసి కొత్తగా ఏర్పాటు చేసి మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ పని పూర్తి చేయడానికి బీహార్ రాష్ట్రా నికి చెందిన వారికి అప్పగించారు. శుక్రవారం తెల్ల వారుజామున రెండు గంటల ప్రాంతంలో ఒక దుండగుడు లక్ష్మీనారాయణ నివాసముండే ఫ్లాట్‌లోకి గుట్టుచప్పుడు కాకుండా ప్రవేశించాడు. అప్పటికే గాఢ నిద్రలో ఉన్న లక్ష్మీనారాయణ ఆయన భార్య ఉన్న విషయాన్ని గమనించిన దుండగులు తెరిచి ఉన్న అల్మారా లో ఉన్న 36 తులాల బంగారు నగలు, 35 వేల రూపాయలతో ఉడాయించాడు. ఉదయం లక్ష్మీ నారా యణ నిద్రనుంచి లేచేసరికి అల్మారా తెరిచి ఉండడంతోపాటు అందులో ఉన్న బంగారు నగలు నగదు కనిపించకుండా పోయింది. ఒక్కసారిగా షాక్‌కు గురైన వారిరువురు వెంటనే సమీపంలోనే ఉన్న చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాడు. సమాచా రమందుకున్న చిక్కడ పల్లి ఏసీబీ ఎల్ రమేష్ కుమార్, ఇన్స్పెక్టర్ రాజు నాయక్, క్రైమ్ డి ఐ శంకర్ తో పాటు చిక్కడపల్లి క్రైమ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. స్థానికంగా ఉన్న సీసీ పుటేజ్‌ను ఇతర మార్గాల ద్వారా కొంత సమాచారాన్ని సేకరించారు. చోరీకి గురైన అపార్ట్మెంట్ చుట్టూ ఉన్న సిసి టీవీ కెమెరాల ద్వారా ఏవైనా క్లూస్ లభించే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

కాగా ఆల్మరాలో ఉన్న బంగారు ఆభరణాలతో నేడు శ్రావణ శుక్రవారం కావడంతో పూజలు నిర్వహించాల్సి ఉంది. కానీ బంగారం మొత్తం చోరీకి గురు కావడంతో వారంతా తీవ్ర ఆవేదనకు గురయ్యారు. దొంగతనం ఎలా జరిగింది, ఇందులో ఎంత మంది పాల్గొన్నారు, ఈ అపార్ట్మెంట్లోకి ఎలా వచ్చారు, ఎవరైనా వీరికి సహకరించారా, అపార్ట్మెంట్లో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన వారిపై ఏమైనా అనుమానాలు ఉన్నాయా అనే కోణాల్లో స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా అనుమానితులుగా భావిస్తున్న చోరీకి పాల్పడిన దుండగులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారి నుంచి వివరాలు సేకరించేపనిలో చిక్కడపల్లి పోలీసులున్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**నార్సింగి, ఆగస్టు 15 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గండిపేట్ మండల పరిధిలో నాయకులు, అధికారులు, ప్రజలు కనుల పండువగా స్వాతంత్ర్య వజ్రోత్సవ జెండా పండగను జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచే దేశభక్తి గీతాలతో గ్రామాలు, కాలనీలన్ని మారుమ్రోగిపోయాయి. వీధులలో భారత్‌మాతాకి జై... అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. లౌడ్ స్పీకర్లలో దేశభక్తి గీతాలను పెట్టి ప్రజలను ఉత్తేజపరిచారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్పోరేటర్లు తమ తమ వార్డుల పరిధుల్లో పతాకావిష్కరణ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ రాందాస్ ముదిరాజ్ త్రివర్ణ పతాకంను ఆవిష్కరించారు. కస్తూర్బాగాంధీ ట్రస్టు లో ఇంచార్జి పద్మ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

**నార్సింగిలో :** నార్సింగి పోలీసుస్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి జెండాను ఎగురవేశారు. గండిపేట్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి పతాకావిష్కరణ చేశారు. నార్సింగి మున్సిపల్ ఆవరణలో కమీషనర్ కృష్ణమోహన్‌రెడ, జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగేంద్రబాబు, టిపిఓ మణిహారిక, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టినాగులపల్లిలో పుర ప్రముఖులు శిశుపాల్‌సింగ్ పతాకావిష్కరణ చేశారు.

**మణికొండలో :** మణికొండలో రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఆర్టీఓ సదానందం, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ప్రదీప్ కుమార్, ప్రభుత్వ పాఠశాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్ వివిధ కాలనీలలో మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డిలు త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు.

**మెహిదీపట్నంలో..**

**మెహిదీపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త :** కార్వాన్ లో మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. ఎటు చూసినా జాతీయ జెండాలే కనిపించాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు త్రివర్ణ పతకాన్ని చేతబూని స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. బస్తీలు, కాలనీలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు,


సత్యనారాయణ నగర్ కాలనిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సత్యనారాయణ నగర్ కాలనీ లో ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్, కార్వాన్ లో బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఠాకూర్ అమర్ సింగ్, గుడిమల్కాపూర్ యాదభవన్ చేరస్తా వద్ద జరిగిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాష్, గుడిమల్కాపూర్ జ్యోతి రావు పూలే వద్ద బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షు లు దేవర శ్రీనివాస్, బాలాజీ నగర్ కాలనీ లో బీజేపీ రాష్ట్ర నాయకులు వై అనిల్ చారిలు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ స్వాతంన్త్ర కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకున్నారు.


కార్వాన్ లో ఠాకూర్ అమర్ సింగ్


IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD.
E.P.No. 464 of 2014
in
Dispute No. 177 of 2013
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd. A.S.Rao. Nagar Branch.
...Decree Holder.
And
Mr.P.Mahesh Kumar & Others.
...Judgement Debtors.
To
Mr. T.V. Maheshwar, S/o. T.V.Lingam, R/o. H.No. 7-1-290/13, Maruthi Veedi, Chapala Bavi, Secunderabad.
... J.D.No.03.
Please take notice that the above EP is filed against you for recovery of Rs.4,12,433/- (Rupees Four Lakhs Twelve Thousand Four Hundred Thirty Three Only) and the same is posted to 29th day of August, 2025 for your appearance in the court at 10.30 A.M. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.
// BY ORDER OF THE COURT //
Sd/-M.RAHUL & A.LAVAN KUMAR, ADVOCATE
# FLAT NO.405, B-BLOCK, MAHALAKSHMI ESTATES, NIZAMPET ROAD, KUKATPALLY, HYDERABAD.



మల్కాజిగిరి చౌరస్తాలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్న కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్,లక్ష్మి కాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అతిథిగా కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ విచ్చేసి జాతియ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాబు సత్యనారాయణ సంపత్ రావు సత్యమూర్తి కిషోర్ జోహార్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నారాయణ మల్లేష్ గౌడ్ వల్లె విజయ్ కుమారి జోహార్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లో జాతీయ జెండాను ఎగురవేసిన అఖిల హైదరాబాద్ హమాలీ సంఘం అధ్యక్షుడు కుమార్, ప్రధాన కార్యదర్శి దానం శేఖర్ తదితరులు



మలక్ పేట పల్టాన్ లో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ చైర్మన్ జి. బాలకృష్ణ యాదవ్, చిత్రంలో వంజరి వినోద్ కుమార్, వంశీ యాదవ్, శశాంక్ యాదవ్ తదితరులు



ముసారాంబాగ్ నోబుల్ డిగ్రీ కళాశాల వద్ద జాతీయ జెండాను ఎగరవేసిన నోబుల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్. రాజేశ్వర్ రెడ్డి, చిత్రంలో వెంకటేష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు



సైదాబాద్ కాలనీ ఎల్ సి హెచ్ కాలనీ పార్క్ లో జాతీయ జెండా ను ఎగురవేసి వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే బలాల, చిత్రంలో కాసిం, వెంకటేశం, సూర్యం, ముజ్జు, వెంకటరెడ్డి తదితరులు



మలక్ పేట వికలాంగుల కార్పొరేషన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పిస్తున్న చైర్మన్ మూత్తినేని వీరయ్య, ఎండి శైలజ తదితరులు



సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.



బి.యన్.రెడ్డి,నగర్ డివిజన్ గాయత్రీ నగర్ ఫేస్ 2లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డివిజన్ బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి



తొర్రూర్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మల్ రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం రైతు బజార్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రాగుల.



వనస్థలిపురం కాంప్లెక్స్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డివిజన్ బి.జె.పి.అధ్యక్షుడు కాటం క్రాంతిగౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. చిత్రంలో అసెంబ్లీ ఇంచార్జి సామ రంగారెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, తడకమల్ల విజయ్ కుమార్,నూతి శ్రీనివాసరావు, నాయిని శ్రీకాంత్ రెడ్డి తదితరులు.



పెద్ద అంబర్ పేటలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కమిషనర్, నాయకులు



79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం డివిజన్‌లో మహిళలకు చీరెలను పంపిణీ చేస్తున్న శాంతి సాయిజన్ శేఖర్



తార్నాక చౌరస్తాలో జెండాను ఎగురవేస్తున్న మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి చిత్రంలో బీజేపీ నాయకులు తార్నాకలో మువ్వనెల జెండాను ఎగుర వేసిన మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి



క్యాంపు కార్యాలయంపై త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



టికెఆర్ కాలేజీలో జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి: పక్కన తీగల అమర్‌నాథ్‌రెడ్డి, తీగల హరినాథ్‌రెడ్డి



భారత మాత పూజ నిర్వహిస్తున్న మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్



స్పార్క్‌లో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న చైర్మన్, సరూర్‌నగర్ మాజీ ఎంపిపి సామల రంగారెడ్డి



బడంగ్‌పేట్ కార్పొరేషన్ 19వ డివిజన్‌లో మువ్వన్నెల జెండాను ఎగుర వేస్తున్న సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి

# అంబరాన్నంటిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

## శివనగర్ కాలనీలో సిసి కెమేరాలు ప్రారంభం



**నేరేడ్‌మెట్, ఆగస్టు 15,ప్రభాతవార్త :** ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 38 సీసీటీవీ కెమెరాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. ఎండ, వాన, రాత్రి, పగలు తేడా లేకుండా 24 గంటలూ పనిచేసే ఈ ఎలక్ట్రానిక్ కన్ను నేరస్తుల కదలికలను పసిగట్టడంలో పోలీసులకు ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో కాలనీలో నేరాలు తగ్గుముఖం పడతాయని, ప్రజలు నిర్భయంగా జీవించవచ్చన్నారు. శివనగర్ కాలనీ వాసులను ఆదర్శంగా తీసుకుని, నేరేడ్‌మెట్‌లోని అన్ని కాలనీల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నేరేడ్‌మెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్, ఎస్సైలు చంద్రశేఖర్, పరమయ్య, శివనగర్ కాలనీ అధ్యక్షులు అంజయ్య, ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఒలిపెంటా చౌరస్తాలో జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, కార్పొరేటర్

**నాచారం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద గౌరవ ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అదేవిధంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వివిధ కాలనీలల్లో, సంక్షేమ సంఘాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## భక్తిశ్రద్ధలతో సంతోషిమాత గాజుల పూజ



శ్రీ సంతోషిమాత గాజుల పూజలో పాల్గొన్న మహిళలు

**ఎల్. బి.నగర్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** దిల్ సుఖ్ నగర్ లోని శ్రీసీతారామాంజనేయ స్వామి, శ్రీ సంతోషిమాత దేవాలయంలో వలయావళి పూజ (గాజుల పూజ) కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు దేవాలయం అధ్యక్షుడు పి.శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి గుడిశెట్టి అరవింద్ గుప్తాలు తెలిపారు. శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానపీఠాధీశ్వరులు, పరమహంస పరివ్రాజక అనంత శ్రీ విభూషిత శ్రీమదబినవొద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామి ఆశీస్సులతో అమ్మవారి గాజుల పూజా కార్యక్రమం నిర్వహించామన్నారు. శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా 306 మంది మహిళలతో గాజుల పూజా కార్యక్రమం పేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించామన్నారు. గాజుల పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరై తమ ముక్కులను తీర్చుకున్నారు.

## మహనీయుల త్యాగాలు మరవద్దు:ఎమ్మెల్యే



జెండాకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య, దప్పు వినోద్ కుమార్

**ఎల్. బి.నగర్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** తెలంగాణ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సంఘం నాగోల్ అధ్యక్షులు దప్పు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నాగోల్ అంబేద్కర్ సంఘ భవనము వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ గోల్కొండ మైసయ్య, తూర్పటి చిరంజీవి. దప్పు నర్సింహ రాజు, సగ్గు రమేష్, దప్పు పోచయ్య, సగ్గు శంకర్, గట్టు దక్కయ్య,గొల్ల సతీష్ యాదవ్, దప్పు విజయ్, దప్పు సాయి రాం, కత్తుల అనిల్, పిలయిపల్లి నర్సింహా, గట్టు హరినాథ్, దప్పు చిన్న సాయి, దప్పు నావాకిశోర్ పాల్గొన్నారు.అదేవిధంగా నాగోల్ సుజాత హోటల్ చౌరస్తా వద్ద నాగోల్ గ్రామ మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు.

## మీర్‌పేట్ ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ అధ్యక్షునిగా పన్నాల తులసీరెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, నాయకులు దిండు భూపేష్‌గౌడ్ తదితరుల సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ సందర్భంగా అధ్యక్షుడునిగా పన్నాల తులసిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షునిగా పాలమూరి రాజు, ఉపాధ్యక్షునిగా పగిళ్ళ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కొత్త రాజేష్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కొత్తకాపు పరమానందరెడ్డి, కోశాధికారిగా బేకరి మురళీధర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బాకు జానయ్య, సామంతుల శేఖర్, జెండాల శ్రీనివాస్, పొన్నాల వెంకటేష్, పిట్టల శ్రీనివాస్, మదన్‌మోహన్‌గౌడ్, ప్రధాన సలహాదారులుగా మాదుగుల అరవింద్ శర్మ, కేతారపు సంజీవరెడ్డి, మైలవరం కేశవచారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# యాప్రాల్‌లో అక్రమ దందా...

**-సర్కారు ఖజానాకు గండి!**
**-నివాస అనుమతులతో వాణిజ్య నిర్మాణాలు...**
**-చోద్యం చూస్తున్న పట్టణ ప్రణాళికాధికారులు..**





**నేరెడ్ మెట్, ఆగస్టు 15ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలోని యాప్రాల్ ప్రధాన రహదారి అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు పాతరేస్తూ కమర్షియల్ షెట్టర్లు వెలుస్తున్నా, సంబంధిత పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు మాత్రం కళ్లు మూసుకుంటున్నారు. నివాస గృహాల పేరుతో అనుమతులు పొంది, వాణిజ్య సముదాయాలుగా మార్చేస్తున్నా ఖిమాకేంటిఖి అన్నట్లు వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాప్రాల్ శైలీగార్డెన్ చౌరస్తా నుంచి ఎంప్లాయిస్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా వ్యాపార సముదాయంగా మారింది.యాప్రాల్ సబ్ స్టేషన్ వెళ్ళే దారిలో దర్జాగా కమర్షియల్ షెటర్లు వెలుస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అసలే ప్రధాన రహదారి రద్దీగా మారుతున్నా నేథప్యంలో కొందరు రోడ్డు పక్కనే కమర్షియల్ షెటర్లను నిర్మిస్తూ వ్యాపార సముదాయాలకు అడ్డగా మారుస్తున్నారు. ఈ కమర్షియల్ దందా వెనుక భారీగా ముడుపులు చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని యాప్రాల్, పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా అక్రమ వాణిజ్య నిర్మాణాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. ముఖ్యంగా యాప్రాల్ ప్రధాన రహదారికి ఇరువైపులా ఇంటి యజమానులు నివాస గృహాలకు అనుమతులు పొందుతున్నారు. నిర్మాణం పూర్తయ్యాక, గ్రౌండ్ ఫ్లోర్‌లో నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ షెట్టర్లను నిర్మించి అద్దెలకు ఇస్తున్నారు. వాస్తవానికి, వాణిజ్య నిర్మాణాలకు చెల్లించాల్సిన ఫీజులు, పన్నులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ భారాన్ని తప్పించుకునేందుకే ఈ అక్రమ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి.. నివాస, వాణిజ్య భవనాలకు జీహెచ్ఎంసీ విధించే ఆస్తిపన్ను, నిర్మాణ అనుమతి ఫీజుల మధ్య భారీ వ్యత్యాసం ఉంటుంది. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహించడం వలన జీహెచ్ఎంసీ ఏటా కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోతోంది. క్షేత్రస్థాయి అధికారులు ఈ అక్రమ నిర్మాణాలను గుర్తించి, వాటికి నోటీసులు ఇచ్చి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కానీ, కాసులకు కక్కుర్తి పడుతున్న కొందరు అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ, ఈ అక్రమాలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల అండతోనే... పట్టణ ప్రణాళికా విభాగంలోని కొందరు అధికారుల అండదండలతోనే ఈ అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని స్పష్టమవుతోంది. రోజూ తమ కళ్ల ముందే నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా, వారు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ ఇబ్బందులు కూడా తీవ్రమవుతున్నాయి. తీసుకున్న అనుమతికి విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం పూర్తి చట్టవిరుద్ధం. నివాస అనుమతితో వాణిజ్య నిర్మాణం చేపడితే, ఆ నిర్మాణాన్ని కూల్చివేయడంతో పాటు, యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేసే అధికారం కూడా అధికారులకు ఉంది. కానీ, యాప్రాల్‌లో ఈ నిబంధనలు గాలికి కొట్టుకుపోతున్నాయి. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి, సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపించాలి. ఈ దందాకు పాల్పడుతున్న యజమానులతో పాటు, వారికి అండగా నిలుస్తున్న అవినీతి అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన భవానీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ



**బోడుప్పల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి భవాని నగర్ కాలనీ లో 12 సంవత్సరాలు ఏకగ్రీవంగా కాలనీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు . నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ వచ్చే మూడు సంవత్సరాలు భవాని వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పదవి బాధ్యతలు నిర్వహిస్తారు . శుక్రవారం కమిటీ సభ్యులు హాజరై కాలనీ వాసులు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా భవానీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటి ఏర్పాటు చేయడం.ఈ కమిటీ గౌరవ అధ్యక్షులుగా పోగుల వెంకట్ రెడ్డి, యాంపాల రోసిరెడ్డి ,అధ్యక్షులు మాదిరెడ్డి కొండల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ పెద్ది దేవేందర్ రెడ్డి, ట్రెజరర్ పాదూరు మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు కీసర దామోదర్ రెడ్డి,తానాజీ సాయిబాబా ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎప్పటిలాగానే సహాయ సహకారాలు అందిస్తూ, కాలనీ సంక్షేమానికి సహకరిస్తామని, మాపై నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు.



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో జెండా ఎగరవేస్తున్న కమిషనర్ శైలజ , మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,మాజీ ప్రజా ప్రతినిధులు , మున్సిపల్ అధికారులు

## వంద రోజుల ప్రణాళిక వల్ల ఫలితాలు శూన్యం

### మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



గుర్రంగూడలో రహదారుల ముంపు బాధిత కాలనీ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మున్సిపాలిటీల్లో చేపట్టిన వంద రోజుల ప్రణాళిక వల్ల ఫలితాలు శూన్యమనీ కేవలం మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భారీ వర్షాల వల్ల అతలాకుతలం అయిన గుర్రంగూడ లోని శ్రీనివాసపురం, పంచాయతీ రాజ్ కాలనీల్లో శుక్రవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె పాదయాత్రలు చేస్తూ వర్ష ప్రభావిత సమస్యలను పరిశీలించారు. కాలనీల్లో ముంపునకు గురైన రోడ్లను పరిశీలించిన ఆమె స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నాటి సిఎం కెసిఆర్ సారథ్యంలో భారీ వర్షాలు కురవక ముందే పకడ్బందీగా నాలాలు, డ్రైనేజీల పూడిక తదితర పనులు చేసే వారని అన్నారు. దీని వల్ల భారీ వర్షాలు కురిసినా వరద నీరు సాఫీగా వెళ్లేదని తెలిపారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కార్పొరేషన్లలో వంద రోజుల ప్రణాళిక పేరిట హడావిడియే తప్ప ప్రజల సమస్యలు తీర్చే పనులు చేయడం లేదని ఆమె ఆరోపించారు. ఇప్పటికే 70 రోజులకు పైగా గడిచినా ఈ ప్రణాళిక వల్ల ఏమి సాధించారో వరద ముంపు సమస్యలు పరిశీలిస్తే అర్థమవుతుందని ఆమె అన్నారు. ఎస్ఎన్‌డిపి నాలాల పనులను పూర్తి చేయడంలో విఫలం అవుతున్నారని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్ఎన్‌డిపి పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుర్రం సాయికిరణ్‌రెడ్డి, కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, ఇఎల్‌వి అశోక్, పలువురు నాయకులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.